విలేకర్ల ఫోన్ నంబర్లు
నార్పల - బాలకృష్ణారెడ్డి : 94402 04166
పుట్లూరు - హరినాథరెడ్డి : 98493 31180
యల్లనూరు - లక్ష్మీపతి : 95028 35976

May 31st, 2016 , SAKSHI.

# ఆధునిక వ్యవసాయంతో ఖర్చులకు చెక్

– దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రాల శిక్షణ ,పరీక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ పీపీ రావు



గార్లదిన్నె : భారతదేశంలో ప్రస్తుతం వ్యవసాయ రంగంపై 80 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో తయారవుతున్న ఆధునిక యంత్రాలతో పంటలు సాగుచేయడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చునని దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ ,పరీక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ పీపీ రావు సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర : రైతులకు ఆధునాత యంత్రాల,పంటలు సాగుపై శిక్షణ ఇస్తారా?

జ: మార్కెట్‌లోకి ఆధునిక యంత్రాలు వస్తే మొదట ట్రాక్టర్‌కు వచ్చి అక్కడ పరీక్షించిన తరువాత మార్కెట్‌లో విడుదలవుతాయి. రైతులకు తప్పకుండా శిక్షణ ఇస్తాము. అలాగే యంత్రాల పనితీరుపై మెలకువలు నేర్పిస్తాం.

ప్ర : రైతులకు ,విద్యార్థులకు ఏఏ కోర్సులపై శిక్షణ ఇస్తారు?

జ: వ్యవసాయ యంత్రాల శిక్షణ-పరీక్షణ సంస్థలో యూజర్ లెవల్ కోర్సులు, టెక్నీషియన్ లెవల్ కోర్సులు వంటి వాటిపై శిక్షణ అందిస్తాము.

ప్ర : దరఖాస్తు ఎలా చేసుకోవాలి..?

జ: దరఖాస్తు ఫారము రూ.20 స్వయంగా కాని, మనియార్డరు ద్వారా చెల్లించి శని,ఆది వారాలలో తప్ప మిగిలిన అన్ని పని దినాలలో సంస్థలో పొందవచ్చు.

ప్ర : అర్హత ఏముండాలి..?

జ: 8వ తరగతి విద్యా అర్హత ఉండాలి. అలాగే 18 సంవత్సరాలు వయస్సు ఉండాలి. వ్యవసాయం ,యంత్రాలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ప్ర : శిక్షణ సమయంలో ఫీజులు ఏమైన చెల్లించాలా?

జ: కోర్సులన్నీ ఉచితం, ఎలాంటి ఫీజులు వసూలు చేయం. శిక్షణ సమయంలో ఉపకారవేతనాన్ని అందిస్తాం.